
"వెళ్లొస్తానండీ . . ." నారాయణ ఆ మాట అనటం ఆరోమాటు

"వెళ్లొచ్చు కూర్చోండి. ఏ మంతతొందర?" సమాధానం అన్నిమాట్లూచెప్పి కూర్చోబెట్టాడు చంద్రమౌళి.



రచన: కాటూరు రవీంద్ర-త్రివిక్రమ్

మొహమాటం కొంత, ఆదుర్దా కొంత నారాయణను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. అతను చెవుల్ని మౌళి వాక్య విన్యాసానికి అంకితంచేసి మనసుని, బయట వదలి వచ్చిన చెప్పుల కాపలాకి పంపాడు.

అదక్కడే ప్రదక్షిణలు కొడుతోంది.

అసహనం పేరుకుపోతోంది.

తెగింపు దశ వచ్చేసింది.

ఖచ్చితమైన, నిర్మొగమాటమిగల నిర్ణయానికొచ్చేసాడు.

"ఇహ నే వెళ్తాను. నన్నాపకండి" ఈమాట అంటూనేదూకుడుగా వాకిట్లోకి పరుగులాంటి నడకతో చేరాడు.

లేవు!

చెప్పులు పెట్టిన జాగా శూన్యంగా, వెక్కిరింతగా చూస్తు కనిపించింది.

కళ్లు నులుముకుని చూడాలనిపించింది.

అవసరం లేదు.

కళ్లకింకా శక్తి లోపించలేదు.

అవి సునిశితంగా చూడగలవు...

అపనమ్మకం— తనిక్కడే పెట్టాడు కదు? ఇంటి దగ్గర్నుండీ తెచ్చాడు కదు?...మరెన్నో యిలాంటి సందేహాలు.

అనిశ్చితంగా, అస్థిమితంగా అటు,యిటూ కంగారుగా వెతుక్కున్నాడు. చాలా చెప్పుల జతలున్నాయి.

లేనివి తనవే!

మౌళి గారింటికి;చాలా మందివస్తుంటారు

అందరూ హోదాగల వాళ్లు.

పనివాళ్లూ ఉంటారు... కాని నిజాయితీ ఉన్నవాళ్లని పేరు...

ఆ యిల్లు మరీ రోడ్డుమీద ఉంటుంది.

సంబంధం లేనివాళ్లు, కేవలం చెప్పులమీద ప్రీతికేవాళ్లు వచ్చినా ఆశ్చర్యం లేదు.

అలా రోడ్డువైపుకు తొంగి చూసాడు.

లోపలినుంచీ ఆవేశం పెల్లుబికింది.

ఇప్పుడే చెప్పులు కాళ్ళకి వేసుకు వెళ్తూ కన్పించకూడదూ — కన్పిస్తే ?! తను 'జేమ్స్‌బాండ్' అయిపోతాడు. వాడిని చితగ్గొట్టేస్తాడు. అల్లంత దూరంలోఉన్నా ఫర్వాలేదు. 'టార్జాన్'లా పెద్ద గొంతు గొంతెత్తి వాడి కాలర్ పట్టుకోగలడు.

దగుల్బాజీ వెధవ...

దొంగ రాస్కెల్...

నాలిక బద్దలుకూడా దొంగతనం చేసే రకాలు బయల్దేరాయి. వెధవ సొసైటీ... వెధవ బుద్ధులు... డర్టీ ఫెలోస్...

ఇహ ఇండియా పైకిరాదు...

హే భగవాన్!

వీళ్లనింకెక్కడ 'రిపేరు' చెయ్యడం?

వెంటనే — ఓ హైడ్రోజన్ బాంబు పేల్చెయ్యి...వెధవల్ని కాల్చెయ్యి...ఆగ్రహంతో గుండెల్లో మంటలు రేగుతున్నాయి.

చెప్పులు — వెధవది చెప్పులక్కూడా 'సెక్యూరిటీ' లేకుండా పోయింది. అవికూడా 'ఇన్సూర్' చేసే రోజు లొచ్చేట్లున్నాయి. దొంగలు... ఎవర్ని చూద్దామన్నా ఘరానా దొంగలు...

"ఏవిటి నారాయణగారూ! అర్జంటుగా వెళ్లిపోవాలన్నారు. అలా దిగాలుగా నిలబడ్డారేమిటి?" ఎందుకో బయటకు వచ్చిన చంద్రమౌళి అడిగేడు.

తెల్లమొహం వేసాడు.

"చెప్పులు పోయాయండీ" నవ్వాలనుకుని ఓడిపోయేడు.

"నిజమే! యిక్కడే?! కొత్త చెప్పులా? ఖరీదైనవా? ఏ రంగులో ఉంటాయి? ఆశ్చర్యంగా ఉందే! ఎవరో దొంగవెధవలు. సామాన్యంగా యిక్కడలా జరగదే... ఇక్కడే ఉంచారా?"

ఇహ వినలేక పోయాడు.

బాధపెంచే సానుభూతులు కొన్ని!

"వస్తానండీ! తొందరగా వెళ్లాలి"

ఈసారి తొందరపడ్డాడు. ముందర అక్కణ్ణుంచీ నిష్క్రమించకపోతే ప్రశ్నల జడివాన తట్టుకోలేడు.

ఎనిమిది గంటల రాత్రయినా యింకా నేల చుర్రుమంటూనే ఉంది. ఇది బెజవాడ! అనుకున్నాడు.

రోజూ ఎన్నివేల మంది, లక్షల మంది, కోట్లమంది యీ దేశంలో చెప్పులు లేకుండా నగ్నచరణాలతో నడుస్తున్నారో!

ఎందరి కాళ్లు వసుంధరాధరాల వేడిమికి మందారాలైపోతున్నాయో...

ఆగిపొయ్యాడు...

పాదంలో ఏదో సూదిరాయి గ్రుచ్చుకుంది దులుపుకున్నాడు.

నడుస్తున్నాడు.

తను చిన్నతనంనుండీ చెప్పులు లేకుండా లేడు. నాన్నగారు ఆ విషయంలో మరీ పట్టుదలమనిషి.

పాత చెప్పు తెగి కొత్తది కొనేలోగా తన పాదంలో మేకు గుచ్చుకుంది. కొత్త చెప్పులు మర్నాడే కొన్నారు. కానీ, ఆర్నెల్ల తర్వాత ధనుర్వాతం వచ్చి క్రొత్త జన్మెత్తాడు తను!

ఈ మాట జ్ఞాపకం రాగానే వళ్లు జలదరించింది.

భయంభయంగా పడుతున్నాయి అడుగులు.

ప్రచ్ఛన్నంగా ప్రాణాలు దాచుకున్న ఒక రాకుమారుణ్ణి—పాదరక్షలులేకుండా నడిపించి, అతని సుకుమారత్వాన్ని తక్షణం పసికట్టి పట్టుకున్నార్ట శత్రువులు!

చెప్పుల్లో అంతకీలకం ఉంది మరి...


తన పిచ్చిగానీ—అందరూ యిలాగే భయపడుతున్నారా? శక్తిలేని వాళ్లేం చేస్తున్నారు? తనయితే రెండు రోజులు ఒంటిపూట తిని అయినా చెప్పులు కొనాలనుకుంటాడు.


జీవితంలో చెప్పులు కన్న అత్యవసరాలు ఉన్నవాళ్లు చాలా మంది ఉన్నారు.

"ఒరేయ్! ఏమిట్రోయ్... నన్ను చూసి కూడా ఎరగనట్లు వెళ్లిపోతున్నావ్? నేను నీకేమీ అప్పిచ్చినట్లు జ్ఞాపకం లేదే?" నిలదీసాడు చలపతి.

"ఇప్పుడో పదిరూపాయలివ్వు అర్జంటుగా... నా చెప్పులెవడో కొట్టేసాడు..."

"అయితే — యిది తిరిగొచ్చేదికాదు!





DAVARIN
టెరీన్-కాటన్ షర్టింగ్

DAVANJOY
టెరీన్-కాటన్ షర్టింగ్

RAMSON
టెరీన్ కాటన్ సూటింగ్స్

MONSIEUR
టెరీన్ కాటన్ సూటింగ్స్

దావణగెరె
బట్టలు

ది దావణగెరె కాటన్ మిల్స్ లిమిటెడ్—
...సాంప్రదాయముగా వస్త్రాలిక సౌందర్యమును సమకూర్చుమను!

Thomas/DCM/12 e Tel

వొస్తేమరి ...'' మాయమయ్యాడు మెరుపులా ...

నిజమేనేమొ! వాడికి తిరిగి యివ్వటం జరగకపోవచ్చు.

తల బ్రద్దలు కొట్టుకు పోతోంది...

మందుల కొట్లోకి నడిచాడు.

బాగా రద్దీగా ఉంది.

'ఆస్ప్రో' తీసుకున్నాడు. కాసిని మంచినీళ్లు అడిగి, మాత్ర అక్కడే మింగాడు. గుమ్మం దగ్గర, ప్రక్కగా రెండు జతలు చెప్పులు పడి ఉన్నాయి.

ఒకటి కాళ్లకి వేసుకుంటేనో ...

ఛ...అలవాటు లేనిపని.

పట్టుబడితే దరువు పడుతుంది—పరువు పోతుంది!

## జోళ్లు

చెప్పులొక లెక్కా ?

బ్యాంకులే దోపిడీ అయిపోతున్నాయి.

అంతా బాగానే ఉంది.


చెప్పులక్కూడా వేదాంతం కావాల్సి వొస్తోంది.

ఇంత తెలివున్నవాణ్ణి తననే మోసం చెయ్యటం బాధగా ఉంది.

మోసపోవటం ఎంత బాధ!

అదంత త్వరగా మనసులోంచి చెరిగి పోదు...

"ఏమండోయ్ ... ఏమిటి ... మనిల్లే జ్ఞాపకం లేదా ?''




ఇవాళ ప్రొద్దున్నేలేచి ఎవరి మొహం చూసాడో ...

జరిగినదేదో జరిగింది...

పైన యిదికూడా దేనికి ?!

ఊళ్లో ఎవరి చెప్పులు పోయినా తనే అనుకుంటారు. పోలీసు స్టేషన్‌లో ఫొటో తగిలించి, 'డెజిగ్నేషన్' క్రింద 'చెప్పుల దొంగ' అని రాస్తారు. "నీ గ్యాంగులో మెంబర్లెవరో చెప్పు''మని ప్రాణం తీస్తారు.

పోతేపోయింది.

ప్రాప్తంలేదు.

వాణ్ణన్నా తన పేరుచెప్పుకుని తొడుక్కోనియ్...

దానం చేసాననుకుంటే సరి.

ప్రాణాలే పోతున్నాయి.

కాళ్లకి బ్రేకు.

వెనక్కొచ్చాడు.

"ఇవేళ చెప్పులు పారేసానే... మనసు బాగాలేక...''

"ఏమిటి! నిజమే? నేను యింట్లో ట్రాన్సిస్టర్ పోయిందని మీతో ఎలా చెప్పటమా అని సతమత మవుతుంటే — మీరొక వార్త తెచ్చారూ? వెధవ చెప్పులకే యింత బాధేమిటండీ... నేను పాట వింటూనే ఉన్నా... ఎందుకో అలా వంటింట్లో కెళ్లొచ్చేలోగా... వీధి తలుపులు వేద్దామను కున్నా కానీ, ఆఁ...యింతలో ఏమవుతుందను కునీ... అదేమిటండీ... అలా కూలబడిపోయా రేమిటి?''

## వారఫలం

మహేష్

### 28-6-1974 శుక్రవారం మొదలు 4-7-1974 గురువారం వరకు

**మేషం :—** ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. సాహసముతోకూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**వృషభం :—** మీ కార్యక్రమాలకు మార్పులొస్తాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. వారం ఆఖరులో మీరు శ్రమ పడినా, ప్రయోజనం దక్కకపోవచ్చును. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

**మిథునం :—** వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సాటివారితో మాట పట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

**కర్కాటకం :—** ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. సాటివారిలో గౌరవం బాగుంటుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. స్త్రీలకు —పుణ్యకార్యాలు చేస్తారు. విలాస వస్తువులు కొంటారు.

**సింహం :—** అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయంచేస్తారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

**కన్య :—** వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలోసాటివారి పోటీ తగ్గుతుంది. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది.